# దైవం మానుష రూపేణ...

డా॥ మైలవరపు శ్రీనివాసరావు



అది 1967వ సంవత్సరం. నేను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొవ్వూరులో ఆంధ్రగీర్వాణ విద్యాపీఠంలో (సంస్కృత కళాశాల) భాషాప్రవీణ చదువుతున్న రోజులు. అప్పుడు శ్రీచరణులు మా కళాశాలలో కొన్నాళ్ళపాటు విడిదిచేశారు. నేను వారితో పాటొచ్చిన పెద్ద ఏనుగుని చూద్దానికి (చిన్నతనం కదా నాకు) అలా వెళ్తుంటే 'డేయ్! ఇంగు వా!' (ఒరేయ్ ఇలా రా!) అని పిలిచారు. నాకు తమిళం వచ్చునని వారికెలా తెలుసో నాకు తెలియదు. వెళ్ళి పాదాభివందనం చేసి చేతులు జోడించుకు నిలిచాను. తమిళ్‌లోనే కుప్పా లక్ష్మావధానిగారనే పేరున్న మహాపండితులు బందరు (నేటి మచిలీపట్టణం)లో ఉంటారు. వారి దగ్గర ఓ పుస్తకముంది. పట్టుకురా! మఠంలో మేనేజరుగారి దగ్గర సొమ్ము తీసుకో! రేపు సాయంత్రం ఈ పాటికి తెస్తావుగా! అన్నారు. లోపలికెళ్ళిపోయారు. ఆశ్చర్యం అదృష్టం. చెప్పలేని సంతోషమయింది. మేనేజరు రూపాయిన్నర ఇస్తూ పుస్తక వివరాలన్నీ రాసిచ్చి – మిగిలిన చిల్లర ఉంచేసుకో! అన్నాడు.

మర్నాటి ఉదయమే వెళ్ళి సాయంత్రంలోగా ఆ పుస్తకాన్ని (ఆదిశంకరుల స్తోత్రాలూ చిరువ్యాఖ్యా) తెచ్చి వారి కోసం ఎదురుచూస్తూ నిలబడితే – ఆయన దర్శనం ఇయ్యరు. నీకు దొరకదు. సమయమయిపోయింది. అంటూ ఆ పుస్తకాన్ని లోనికి తీసుకెళ్ళిపోయారు.

ప్రతిరోజూ కచ్చితంగా రాత్రి 7నుండి వారి ప్రవచనం సాగుతూండేది. నేను ప్రవచనాన్ని వినడానికి వెళ్ళి రాసుకుందామను కుంటూంటే మేనేజరు గారే – ఏనుగొకటి బొమ్మ ఉన్న ఎలిఫెంట్ టేకుదూలాన్ని మోసుకెళ్తూండే బొమ్మ ఉన్న ఎలిఫెంట్ ఎక్సర్‌సైజు పుస్తకాన్నిస్తూ 'రాసుకో!' అన్నారు. ఇదంతా నా ఆనందాయత్త జ్ఞాపకాలు కాబట్టి రాసాను తప్ప శాఖాసంక్రమణం అసంబద్ధం అనుకోవద్దు దయచేసి.

**ప్రాక్ పాశ్చాత్య సమన్వయదృష్టి :–**

సాధారణంగా యతీశ్వరులూ, మఠాధిపతులూ, సంన్యాసులూ, తాపసులూ ప్రపంచ ప్రజానీకం ఎలా సంప్రదాయాలకి దూరమైపోతోందో – లేదా – దైవధ్యానాన్నో ఇలా తమ ప్రసంగాల్లో విన్పిస్తూంటారు. అయితే శ్రీవారు తమ ఎదురుగా కన్పిస్తున్న శ్రోతలనాడిని బట్టి ప్రసంగించడం చెప్పుకోదగ్గ విషయం.

శ్రోతల్లో ఒక విద్యార్థికుడు – భాషల్లో తలోభాషకీ తలో వర్ణసమామ్నాయా సంఖ్య (ఉదా.కి సంస్కృతానికి 50, ఆంగ్లానికి 26, అచ్చతెలుక్కి 36, ఆంధ్రభాషకి 56..ఇలా) ఉండడం ఎందుకు? పైగా ఒకలా రాసుకుని మరోలా ఉచ్చరించడం దేనికి? ఇలాంటి భేద ఉచ్చారణాన్ని వంకగా చూపిస్తూ సంస్కృతాన్ని ఎక్కువచేసి చెప్తూ దాన్ని గొప్పగా చిత్రీకరించడం సబబేనా? అని అడిగాడు.

సాధారణంగా ఇలాంటి ప్రశ్నని కొంత సమయం తీసుకుంటే తప్ప ఎవరూ చెప్పలేరు. శ్రీచరణులు పుంభావ సరస్వతీ మూర్తులూ అపర బృహస్పతిలా అయిన కారణంగా వెంటనే ప్రారంభించారు సమాధానాన్ని.

అందరికీ బాగా ప్రాచర్యంలో ఉన్న ఆంగ్లాన్ని తీసుకుందాం. World అనే పదాన్ని 'వొరల్డ్' అనకూడదు. 'విరల్డ్' అని అసలు అనకూడదు. రెంటికీ మధ్య ధ్వనితో 'ఒ' అనే అక్షరధ్వని వినపడకుండా పలకాలి. అక్షరాలని అధికంగా రాసుకోడం, ఆ వర్ణానికున్న సహజధ్వనిని మార్చిపలకడం, often walk లో ఉన్న కొన్నిటిని పలక్కుండా ఉండడం దేనికి? often walk లో ఉన్న కొన్నిటిని పలక్కుండా ఉండడం దేనికి? వీటినే సంస్కృతం ధ్వనులు అని చెప్పింది. 'శ్రీ' నీ పలకకూడదు. వీటినే సంస్కృతం ధ్వనులు అని చెప్పింది.

అలాగే రాసుకున్న అక్షరానికీ ఉచ్చారణకీ పొంతనలేని ధ్వనులెన్నో ఉన్నాయి ఆంగ్లంలో. cell, cinema, వంటి పదాల్లో ఉన్న 'ష' సకారధ్వనితో ఉంటుంది. అదేమరి coffee, calender

వంటి వాటిలో 'క'లా ఉంటుంది. fairy, philosophy, rough అనే పదాల్లో కన్పిస్తున్న 'ఫ'ధ్వని మాటిలోనూ మూడు తీరుల వర్ణాలతో ఉంటుంది. nation, station, junction tionµ అనేది 'షన్' ఉచ్చారణతో ఉంటుంది. ఇలా వందలకొద్దీ ఉదాహరణలని రాతకీ ఉచ్చారణకీ సంబంధం లేకుండా ఉన్నవాటిని అంగ్లంలో చూపించవచ్చు. అలా ఉండడానికున్న కారణాన్ని ఎవ్వరూ చూపలేదు. చూపించలేదు..చూపలేరు కూడా.

ఆ అక్షరాల ఉచ్చారణకీ అక్షర లేఖనానికీ సరైన వర్ణాల సంఖ్యని ఉంచిపలికే పలికించే భాష సంస్కృతం. అంటే ఏమన్నమాట? అక్షరాల సంఖ్యని తగ్గించుకుని అడ్డదిడ్డంగా ఉచ్చరించుకుంటూ ఉండడం కంటె, సరిపోయిన తీరులో ఉచ్చరించడానికావలసిన అక్షరాలని పెట్టుకోని భాష ఆంగ్లమన్నమాట. ఎంతమటుకూ 26 వర్ణాల్లో కన్పించే భాష అనుకుని మురిసిపోవడమే తప్ప సంస్కృతంలా ఉంటే ఎంత బాగుండుననే ఆలోచనకిరారన్నమాట ఆ పాశ్చాత్యులు.

సంస్కృతంలో 'ఫ' అనే అక్షరం (పఫబభమ) ఉంది. విద్యాధికులు కొందరు కూడా ఫలితం (falitam)అనే ఉచ్చారణతో కన్పిస్తూ ఎవరైనా 'phalitam' అని '........'శో ఉచ్చరిస్తూ నవ్వుతుంటారు - తాము సరిగా పలకడం లేదని తెలియక.

పైగా సంస్కృతంలో 'థ-ధ' అనే రెండు వర్ణాలున్నాయి. అర్ధం అని రాస్తే 'సగం' అని అర్థం. అర్థం అని రాస్తే భావమని అర్థం. రెంటికీ తేడాని తెలిపేందుకూ తెలుసుకునేందుకూ (పొట్టలో చుక్క అంటుంటారు) వత్తు అక్షరం మధ్యలో ఓ చుక్క ఉంటుంది తెలుగులిపిలో. సంస్కృతంలోనైతే 'అర్థం', 'అర్థః' అని ఈ తీరుగా ఉంటుంది. అక్షరం ఉచ్చారణ అనే రెంటికీ సమన్వయముంటుంది.

తమిళంలో ఒక చిత్రమైన వర్ణం ఉంది. 'తమిళ్' అన్న తీరులో ఉంటుంది. ఆ అక్షరం. ఫ్రెంచిలో కూడ జె.జి. అనే అక్షరాలు 'ళ' ఉచ్చారణతో ఉంటాయి. సంస్కృతంలో నిజానికి 'ళ' లేదు. అయితే 'అగ్నిమీళే...' అని ఋగ్వేద ప్రథమసూక్తాన్ని చదవాల్సివచ్చినా 'అగ్నిమీళే...' అని చదువుతారు. చదవాల్సి ఉంటుంది. మంత్రశాస్త్రంలో 'ళ'కారం ఉంటుంది. అంటూ ఈ తీరుగా 9 భాషల్లోని పదాలూ వర్ణాలూ వాటి స్వరూపస్వభావాలూ ఉచ్చారణ ధోరణులూ వివరించి ప్రతి ఉచ్చారణకీ ఒక్కో అక్షరం ఉండేలా ఉన్న వర్ణసమామ్నాయ విధానం ఉన్నది సంస్కృతానికే.

ఒక్కమాటతో ముగిస్తాము. ఓ గృహిణి అనేక శాకపాకాలు చేస్తూంటుంది. అన్నిటినీ చేసేందుకు అన్ని తీరులపాత్రలూ ఆమెవద్ద ఉంటే సౌకర్యంగా ఉంటుందా? లేక ఏదోలా కొద్దిసరిపుచ్చుకునేలా ఉంటే బాగుంటుందా? అందుకని ఎక్కువ అక్షరాలున్న భాష అని నిరసించద్దు. పరిపూర్ణ భాష అదే - దేవతలు మాట్లాడేది. ఆ భాషలోనే కదా! అనిముగించారు.

**'భష్ట-భ్రష్ట'లకున్న భేదం:-**

మనం చాలా పదాలని తేలికగా వాడేస్తాం. ఒక బలశాలి మనం మోయలేని బరువున్న వస్తువుల్ని అలా తేలికగా ఎత్తేస్తాడు. ఆ వస్తువెప్పుడూ తన బలాన్ని కోల్పోదు కాని, ఆ వ్యక్తి మాత్రం కొన్నాళ్ళకి దుర్బలుడౌతూ ఉంటాడు క్రమక్రమంగా. అంటే ఏమిటన్నమాట? మనం మాటాడే మాటకున్న శక్తీ విలువా ఎన్నటికీ తగ్గకూడదు. తగ్గేలా మనం పలక్కూడదు అని.

'ఋషి' అనే మాటని వింటుంటాం. సామాన్యులందరికీ గడ్డాలూ, మీసాలూ దండకమండలాలూ.. ఇలాంటి రూపం గోచరిస్తుంది ఈ మాటని వినగానే. దీనివల్ల ప్రయోజనం శూన్యం.

మందసమిత్రులంతటివారు అగ్నిహోత్రాన్ని చేయకుండా చేయాల్సిన అవసరం లేకుండా ఉండే సంన్యాసవిధానాన్ని అంగీకరించే వారుకారు. భ్రష్టాచారులని కూడ అనేవారు. ఇప్పటికీ మీమాంసకులు కేవలం కర్మవిధానానికే ప్రాముఖ్యమిస్తారు. అకర్మణే ప్రత్యవాయమూ - కర్మణే అభ్యుదయమ్మంటారు సరే.

ఋ దర్శనే అని ధాతువు. ఋషిదర్శనాత్ అంటే దర్శించగలవాడు ఋషి అని అర్థం. ఈమాటని వింటూనే నేటివాళ్ళంతా మాకుమాత్రం కళ్ళులేవా? అయితే మేమూ ఋషులమే అని అపహాస్యం చేస్తారు. పెద్ద బరువున్న పదాలు లోకంలోకీ జనసామాన్యంలోకీ వచ్చేస్తే వాటిని వివరించేవారు లేకుంటే వచ్చే అనర్థం మీదే.

మనలాంటి చూపు కాదుట వాళ్ళది. మనం ఆ ఎదురుగా ఉన్న గోడవరకే చూడగలం. ఋషులు దాని వెనకున్న దాన్నీ - మనం ఆకాశంలో కొంత ఎత్తువరకే చూడగలిగితే వాళ్ళు ఆ శూన్యాకాశంలో ఎంతదూరం లేనితనం ఉందో అంతవరకూ చూసి 'అదిశూన్యమే' అని నిర్ణయించ గలిగారు.

అంతేకాదు. మనకి జరిగిపోయిన ఈ క్షణం వరకూ జరిగినదంతా తెలుసు. వాళ్ళది అంత అల్పదృష్టికాదు. వీడు పూర్వజన్మలో ఎవరు? ఈ జన్మలో ఎవడు? రాబోయే జన్మలో ఎవడు కాబోతున్నాడు? ప్రస్తుత జన్మలో కూడ మరుకాలంలో ఏం జరగబోతోంది? ఇలాంటి వాటిని చూడగల శక్తిమంతులు ఋషులు.

అందుకే శాపాన్నిస్తూ ఋషులు - పూర్వజన్మలో ఈ దోషాన్ని చేసి ఇలా పుట్టావు. ఈ శాపం కారణంగా నువ్వు

దోషాన్ని తొలగించుకుని పై జన్మలో ఇలా కాబోతున్నావని చెప్పారు. గజేంద్రమోక్షణ కదా సారం ఇదే!

మనకి కన్పించే పంచభూతాలనీ చూడనివారూ, చూడలేనివారూ ఎవరు? కళ్ళున్న అందరికీ తెలుసు. అయితే తెలియదు నిజానికి. కశ్యపుడున్నాడు. ఆయన ప-శ్య-క (తిరగేస్తే) క-శ్య-పు అయ్యాడు. అంటే భూమిని మనం చూస్తే తెలిసేది భౌతిక రూపమైతే ఆయనకి మాత్రం ఆ భూమిలో ఎంతలోతులో ఏ మట్టి ఏ రంగుతో ఎంత దళసరిగా ఉందో, బొగ్గు, బంగారం, నీరు, లోహాలు..ఇలా ఎంత ఏ పదార్థం ఎంత పరిమాణంలో ఉందో అలా చూస్తూ చెప్పగలిగేవారు. దాన్నే దర్శనశక్తి అన్నారు. అలాంటివాళ్ళు ద్రష్టలు. భౌతికంగా పరిశోధన చేస్తే మాకు తెలుస్తుంది గదా అంటారు విజ్ఞానశాస్త్ర వేత్తలు. మంచిదే. ఎంతకాలానికి ఏ ఒక్క భూతానికి (పంచభూతాల్లో) సంబంధించినవి తెలుసుకోగలరు? వీళ్లైతే చూస్తూ చెప్పయ్యగలరు. సరే!

ఋషుల్లో ద్రష్టలు అని కొందరుంటారు. వాళ్ళు 'సృష్టి'ని చేయగల శక్తిమంతులు. విశ్వామిత్ర మహర్షి అనేకపర్యాయాలు ఓడిపోతూ మళ్లీ తపస్సు చేస్తూ మళ్ళీ తపస్సు కూలిపోగా మళ్ళీ తపస్సు చేస్తూ ఓ మంత్రమూ ఓడిపోని కొన్ని అక్షరాలు శక్తిమంతమైన వాటిని కలిపి ఉన్న ఓ మంత్రాన్ని దర్శించగలిగాడు. - ద్రష్ట-గా-విశ్వామిత్రుడు ఆ మంత్రశక్తిని దర్శించ గలిగాడు.

ఉదాహరణకి కొలంబస్ అమెరికాని కనుగొన్నాడని చదువుకున్నాం. ఈయన చెప్పకముందు అమెరికా లేదా? ఉంది. అయితే ఈయన చూసి 'ఇదుగో ఇక్కడే ఈ దేశముం'దని చెప్పాడు లోకానికి. ఆ కారణంగా గాయత్రీ మంత్రాన్ని ఎప్పటినుండో ఉన్నదాన్ని దర్శించి చెప్పగలిగాడీయన. ఆ మంత్ర ప్రభావాన్ని కూడ తెలుసుకున్నాడూ తెలుసుకోగలిగాడూ కాబట్టే బ్రహ్మర్షి పదవిని పొందడమే కాక, దేవతలవంటి వశిష్ఠుడామోదిస్తే ఆ తపస్సునుండి వేచివస్తాననగలిగాడు. (..ఏవం వదతుమాయే) ఆ కారణంగా విశ్వామిత్రుడు ఆ మంత్రాన్ని సృష్టిచేసి ఉండలేదు. ఇలా బరువైన పదాలకి అర్థాన్ని తెలుసుకోవడానికి ప్రయత్నాన్ని చేస్తుంటే మన బుద్ధిపై స్థాయిలో ఉంటుంది.

**వ్యాఘ్రీ యథా హరేత్ పుత్రాన్**
**దంష్ట్రాభ్యాం చ న పీడయేత్,**
**భీత పతన భేదాభ్యాం**
**తావద్ వర్ణాన్ ప్రయోజయేత్॥** అన్నాడు.

పాణిని మహర్షి 'సంస్కృత భాషలో ఉన్న అక్షరాలని ఏదో అలా పలికేయకూడదు. పులీ పిల్లీ తమ సంతానాన్ని పదునైన కోరలతో మెడ వెనుక భాగాన్ని పట్టుకొని చెట్లూ గోడలూ మళ్లకంచెలూ దూకిదూకి పారిపోతుంటాయి. అయితే ఆ కోరలు ఏ మాత్రమూ తమ సంతానాన్ని గాయపరచకుండా ఎలా చూసుకుంటాయో అలా మనం కూడా పదాలని సక్రమంగా ఉచ్ఛరించగలగాలి. అప్పుడే మనం భాషించేవాళ్లం అయినట్టు లెక్క అలా మాట్లాడలేని ఎందరో మనకి ఉంటూన్న కారణంగానే బరువైన పదాలన్నీ తేలికగా అయిపోతున్నాయి. ఇందుకే మంత్రశాస్త్ర నిపుణుల్ని 'మంత్రగాడు' అంటూ ఎగతాళి చేస్తున్నారు.

**దర్శనదృష్టి :-**

శ్రీవారి వద్దకు ఎందరెందరో వస్తుంటారు కదా! అలా వచ్చిన వాళ్ళలో ఓ వృద్ధురాలు అతి భక్తితో వారిని దర్శించి వినయంతో ఓ పక్కన నిలబడింది.

స్వామివారు శిష్యుల్ని పిలిచి ఆమెని చూపిస్తూ ఈమెకి ఓ నూరు నిమ్మకాయల్ని ఇవ్వు అన్నారు. భక్తులెవరికీ ఏమిటో విషయం అర్థంకాలేదు. ఆమె కూడా తనకి విషయం తెలిసినా బయటపడకుండా ఉండిపోతే స్వామివారన్నారు. తన ఊళ్ళో క్షుద్రమంత్రాలని వేదబాహ్య విధానంతో వరిస్తూ ఎందరికో ప్రయోగాలని చేస్తూ పీడిస్తూ జీవనాన్ని సాగిస్తోందీమె. ప్రతిరోజూ ఈ ప్రయోగాల నిమిత్తం నిమ్మకాయలు ఆమెకి అవసరం అవుతాయి. అని పలుకుతూ - శిష్యుడు తెచ్చిన నిమ్మకాయలనీయబోతే ఆమె సిగ్గుతో తలవంచుకుని ఇక మీదట అలా చేయనని బోరున విలపిస్తూ వెళ్ళిపోయింది సాష్టాంగ ప్రణామాన్ని చేసి.

**స్వామివారి శిక్షలు:-**

అంత ఎత్తున ఉండే స్వామివారు చాలా కిందికి మనస్థాయికి దిగి ప్రవర్తిస్తుంటారొకప్పుడు. మఠంలో ఓసారి దొంగతనం జరిగింది. అదికూడా మరేదో కాదు. మినపప్పు.ఓ విద్యార్థిని గుర్తించి స్వామివారి ముందుంచి - వీడ్ని ఎక్కడా చేరే అవకాశం లేకుండా చేయవలసిందేనంటూ పలికారు ఉపాధ్యాయులు కూడా.

స్వామివారు చిరునవ్వు నవ్వుతూ వీడు తినగలిగినన్ని గారెలు పెట్టడమే కాక మరింత మినపప్పుని వాడి యింటికి కూడా పంపవలసిందన్నారు. ఎవరికీ ఏమీ తోచలేదు.

వాడికి గారెలంటే ఇష్టం. ఇంట్లో మినపప్పు ఆర్థికమాంద్యం కారణంగా ఉండి అందకపోవచ్చు. ఆ కారణంగా ఈ తీరు పద్ధతిని చేస్తే మంచిదన్నారు. ఆ శిష్యుడు సాష్టాంగపడి ప్రవర్తన మార్చుకుని మహా పండితుడయ్యాడు తర్వాతకాలంలో.

హనుమ ఎలా ఆకాశంలోని (చారణాచరితేపథి) శివ ఎత్తులో ఎగిరాడో అలావెళ్తుండే స్వామివారు, ఇలా నేలమీద కూడా నడుస్తూ ప్రతిక్షణం ప్రతికణంలోని విశేషాన్నీ గమనించగలిగారు. ఏ కోణంలో వారి గురించి రాసినా ఇంకా ఎంతో మిగిలిపోగల ప్రతిభామూర్తులూ, తపశ్శక్తిమం...

**జయజయ శంకర! హరహర ...**